ఆక్వా సాగు చెరువులన్నీ ఏపీ సడా చట్టం కింద నమోదవ్వాలి

అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): జిల్లాలో ఆక్వా సాగు చేసే చెరువులన్నీ ఏపి సడా చట్టం కింద నమోదు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం రెవిన్యూ, మత్స్య శాఖాధికారులతో ఏపి సడా చట్టం అమలుపై కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఏపి సడా చట్టం కింద 64 వేల 193 ఎకరాలు నమోదు చేయవలసి ఉండగా, ఇంతవరకు కేవలం 4693 ఎకరాలు మాత్రమే నమోదు కావడంపై అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన చెరువుల వివరాలను ఏపి సడా చట్టం కింద వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా చెరువుల యజమానులు వివరాలను, ఆధార్ అనుసంధానం చేసి ఏపి సడా చట్టం కింద నమోదు చేయాలనీ, ఇందుకోసం అదనపు సిబ్బందిని కూడా డెప్యూటేషన్ పై అందిస్తామని కలెక్టర్ చెప్పారు. సన్న, చిన్నకారు ఆక్వా రైతులకు రుణాలు, రాయితీలు అందించేందుకు ఏపి సడా చట్టం కింద నమోదు తప్పనిసరన్నారు. మండలాల వారీగా ఆక్వా సాగు విస్తీర్ణంను గుర్తించి మత్స్య శాఖాధికారులు సర్వే రెవిన్యూ శాఖాధికారులతో సమన్వయము చేసుకుని నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని కలెక్టర్ మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, మత్స్య శాఖ రాష్ట్ర అధికారి లాల్ మొహమ్మద్, డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ లు, మత్స్య అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఫౌండేషన్ నిత్యావసర సరుకుల పంపిణీ

బాపట్ల, మార్చి 6 (తెలుగుప్రభ): అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని 10 మంది నిరుపేద మహిళలకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష చీరెలను అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని,గంగిశెట్టి రమేష్, భూ మా శ్రీనివాస్,షేక్ బహుదూర్ ,షేక్ షాబీర్,రియాజ్ బేగ్, ఖాదర్ వలి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

మార్చిలోనే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలి

రెవిన్యూ కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ వెట్రి సెల్వి

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): జిల్లాలో 22ఏ భూ సమస్యలకు సంబంధించి అందిన విజ్ఞప్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ గౌతమీ సమావేశమందిరంలో శుక్రవారం 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, ఆడంగల్ లో భూమి రికార్డునమోదు, కోర్ట్ కేసులు పరిష్కారం ,ఆర్ ఓ ఆర్, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ తో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో నిషేదిత భూముల జాబితాలో రాయితీ భూములు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 22ఏ భూ సమస్యలకు సంబంధించి 229 విజ్ఞప్తులు అందగా వాటిలో 18 పరిష్కరించడం జరిగిందని, 10 కేసులు రిజెక్ట్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన విజ్ఞప్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. మార్చి నెలలో 2249 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయవలసి ఉండగా, 2184 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని, మిగిలినవి రెండు రోజుల్లోగా పంపిణీ చేయవలసిందిగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో భూమి యాజమాన్యం, సాగు విస్తీర్ణం, హద్దులు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఆర్ఓఆర్‌కు సంబంధించి ఏ ఒక్క అంశం పెండింగ్. లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని లని జిల్లాకలెక్టర్ కె. వెట్రి సెల్వి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ శాఖలో కోర్ట్ కేసులకు సంబంధించి వాటికి వెంటనే కౌంటర్ వేయించాలన్నారు. పీజీ ఆర్ఎస్ లో పెండింగ్ లో ఉన్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు, సర్వే శాఖాధికారి అన్సారీ, వివిధ మండలాల తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

బిల్లులు అప్లోడ్‌లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): జిల్లాలో ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన నిర్మాణ పనులు, బిల్లులు అప్లోడ్ పనులు ఈనెల 15వ తేదీ లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పంచాయతీ రాజ్, ఉపాధి హామీ, ఆర్ డబ్ల్యూ ఎస్, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, తదితర ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన నిర్మాణ పనుల ప్రగతిపై శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా జిల్లాలో ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన నిర్మాణ పనులు, బిల్లులు అప్లోడ్ పనులు ఈనెల 15వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్, 1వ తేదీ నుండి ఉపాధి హామీ పథకం వి.బి.జి. రామ్ జీ పథకంగా మారనున్న దృష్ట్యా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు మార్చ్,15వ తేదీలోగా పూర్తిచేసి, బిల్లులను కూడా వెంటనే ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలనీ, నిర్ణీత సమయంలోగా పనులు పూర్తిచేయకుండా, బిల్లులు అప్లోడ్ చేయని బిల్లులు చెల్లింపు బాధ్యత సంబంధిత ఇంజినీరింగ్ అధికారులదే నని కలెక్టర్ స్పష్టం చేశారు. పనులలో ప్రగతి చూపించని, బిల్లులు అప్లోడ్ లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, తాగునీరు సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా సురక్షిత త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్లు, టాయిలెట్లు ఉండాలని, వాటికి నీటి సరఫరా సౌకర్యం ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు దోమల నిర్మూలనకు దోమ తెరలు ఏర్పాటు చేయాలన్నారు.

పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలన్నారు. ఐటిడిఏ పీడీ రాములు నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇరిగేషన్ ఎస్ఈ లు జెడ్. రమేష్, త్రినాథ్ బాబు, దేవప్రకాష్ ఐసిడిఎస్ పీడీ శారద, హౌసింగ్ అధికారి సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖాధికారి విశ్వమోహన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి నాగరాణి, సంబంధిత శాఖల డివిజినల్, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

598 కిలోల గంజాయి పట్టివేత

ఇద్దరు నిందితుల అరెస్టు, డీసీఎం స్వాధీనం

ఏలూరు/జీలుగుమిల్లి, మార్చి 6 (తెలుగుప్రభ): ఏలూరు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా జీలుగుమిల్లి పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో సుమారు 598 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద ఉన్న టాటా డీసీఎం వ్యాన్‌తో పాటు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, వాహనం, ఇతర వస్తువుల విలువ సుమారు రూ.3.14 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. మార్చి 5 సాయంత్రం జంగారెడ్డిగూడెం, అశ్వారావుపేట జాతీయ రహదారి (ఎన్ హెచ్ 516డి)పై తాటియా కులగూడెం వద్ద ఉన్న ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద జీలుగుమిల్లి ఎస్ఐ వి. క్రాంతికుమార్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో జంగారెడ్డిగూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపు వెళ్తున్న టాటా డీసీఎం వ్యాన్‌ను అనుమానం రావడంతో ఆపి తనిఖీ చేశారు. తనిఖీల్లో వ్యాన్‌లో భారీగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులు దిలీప్ కుమార్ మొహంతి (56) గంజాం జిల్లా బిజిపూర్ గ్రామం, జనార్దన్ ప్రాదాన్ (42) ఒడిశా రాష్ట్రంలోని బ్రహ్మపుర్ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం రాజమండ్రి సమీపంలోని బూరుగుపూడి ప్రాంతం నుంచి గంజాయిని లోడ్ చేసి మహారాష్ట్రలోని బీడ్ ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 34/2026గా నమోదు చేసి ఎన్ డి పి ఎస్ చట్టం 1985లోని 8(సి), 20(బి)(ii)(సి), 29(1) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ఈ కేసు దర్యాప్తును జీలుగుమిల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ క్రాంతికుమార్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుళ్లు శ్రీరామ్ మణికంట, లక్ష్మణరావు, రవికుమార్, మహేష్ బాబు, శ్రీనివాసరెడ్డి, సురేష్ పాల్గొన్నారు. అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠాను పట్టుకొని కోట్ల రూపాయల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు, మార్చి 6 (తెలుగుప్రభ): ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. ఈ దిశగా అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సంబంధిత అధికారులతో శుక్రవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయిలో 3000 మందితో, నియోజకవర్గస్థాయిలో 500 మందితో ఈ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినందున నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. వివిధ రంగాలలో విజయం సాధించిన మహిళలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడంతో పాటు వారి విజయాలను వీడియో రూపంలో చిత్రీకరించి ఆయా కార్యక్రమాల్లో ప్రదర్శించే ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తారని,దానిని ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారు కూడా వీక్షించే సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రకాశం, మార్కాపురం జిల్లాల నుంచి కూడా రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొనేందుకు మహిళలను తీసుకువెళ్లేందుకు అవసరమైన బస్సులను కేటాయించాలని చెప్పారు. వీరి రవాణాతో పాటు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలు విజయవంతమయ్యేలా నోడల్ ఆఫీసర్లను కేటాయించాలని చెప్పారు. జిల్లాస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని, నియోజకవర్గస్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డీఆర్ఓ బి.చిన ఓబులేసు, డీఆర్డీఏ పీడీ నారాయణ,మెప్మా పీడీ ఆనంద్ సత్యపాల్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఎంఐపి పీడీ శ్రీనివాసులు, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఎల్.డి.ఎం.రమేష్,ఐసిడిఎస్ పిడి నాగమణి,జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్‌సెర్చ్

దర్శి, మార్చి 6 (తెలుగుప్రభ): సరైన పత్రాలు లేని 15 మోటారుసైకిళ్లను 2 ఆటోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తాళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లూరు శివారులో ఉన్న పాముల కాలనీ ఏరియాలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సెర్చ్ లో దర్శి సీఐ వై. రామారావు సర్కిల్ పరిధిలోని తాళ్లూరు, ముండ్లమూరు ఎస్సైలు మల్లికార్జున, కమలాకర్ మరియు అలాగే పోలీసు సిబ్బందితో కలిసి జల్లెడ పట్టడం జరిగింది. ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేసినారు. ఈ తనిఖీల్లో భాగంగా ముఖ్యంగా గంజాయి గురించి, మత్తు పదార్థాల గురించి తనిఖీలు చేయడం జరిగింది. పాముల కాలనీ ప్రాంతానికి సంబంధించిన అన్ని ఇళ్లలో తనిఖీలు చేపట్టి, సరైన డాక్యుమెంట్లు మరియు నంబర్ ప్లేట్లు లేనటువంటి 15 బైకులు, 2 ఆటోలు గుర్తించి, ఆ వాహన యజమానులకు కొంతమందికి చలనాలు వేయటం, అలాగే రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు కొత్త చట్టాలు మహిళలపై నేరాలు శిక్షలు గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

BAJAJ FINANCE BAJAJ FINANCE LIMITED

నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబాయి, పూణె రోడ్డు, అకుర్డి, పూణె 411035 కార్పొరేట్ కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ పూణె -అహ్మద్‌నగర్ రోడ్డు , విమన్ నగర్, పూణె 411014, శాఖ కార్యాలయం : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు, 4-2-24, సునీల్ బిల్డింగ్, ఎ టు జెడ్ మెగా ఎంపోరియం పైన, ప్రకాశం రోడ్, మెయిన్ రోడ్, తుని 533401, ఆంధ్రప్రదేశ్, అధీకృత అధికారి వివరములు: పేరు: విష్ణు కైమల్, ఇమెయిల్ ఐడి: vishnu.kaimal@bajajfinserv.in, మొబైల్ నెం. +91 7972125519

అనుబంధం – IV-A (రూల్ 8(6) యొక్క నిబంధన చూడుడు)

SARFAESI చట్టం 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్టు") క్రింద స్థిరాస్తి యొక్క అమ్మకం

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క (**"బిఎఫ్ఎల్"**) తనఖా ఉంచబడిన మరియు చట్టం యొక్క నిబంధనల క్రింద బిఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి ఈ దిగువ సంతకందారుచే స్వాధీనపర్చుకోబడిన దిగువ తెల్పిన హామీ గల ఆస్తులకు సంబంధించి రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు / తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ తెల్పిన మొత్తం మరియు తదుపరి వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటిని రాబట్టుకొనుట కొరకు వేలం ద్వారా విక్రయించబడతాయి.

ఈ దిగువ వివరించిన విధంగా బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (**"దిరూల్స్"**) యొక్క రూల్ 8 & 9 క్రింద ఈ దిగువ వివరించిన హామీ గల ఆస్తి **"ఎక్కడ ఉన్నది అక్కడ", "ఎలా ఉంటే అలా" మరియు "ఏది ఉంటే అది"** పద్ధతిన విక్రయించబడుతుంది.

ఇ-వేలం వివరాలు

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	**1. రమణ ఏజెన్సీస్ ప్రొప్రయిటర్ పాలూరి శివ,** నివాసం: సర్వే నం.145, షాప్ నం.01, శ్రీ ప్రకాశ్ స్కూల్ ఎదురుగా పి.ఎల్.పురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -531126. మరియు నివాసం: సర్వే నం.58/11, హనుమాన్ విగ్రహం దగ్గర, ఉద్దండపురం (గ్రామం మరియు పంచాయతీ), నక్కపల్లి (మండలం), విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-531126 **2. పాలూరి శివ తండ్రి పాలూరి దొంగబాబు, 3. రెడ్డి స్వాతి మరియు పాలూరి స్వాతిగా కూడా పిలువబడుతుంది. భర్త పాలూరి శివ** ఇద్దరు 2 మరియు 3 నివాసం: 3-78, ఉద్దండపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531126, సంప్రదించు నెం.9948084823, ఇ-మెయిల్: sivajames823@gmail.com
రుణ ఖాతా నెంబరు	**P6I3PBL3306635**
సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	నోటీస్ తేది : **21-అక్టోబర్-2023** డిమాండ్ మొత్తం **రూ.3337978/-**
06-03-2026 నాటికి చెల్లించవలసిన మొత్తం	**రూ.4714134.15/- (రూపాయలు నలభై ఏడు లక్షల పద్నాలుగు వేల నూట ముప్పై నాలుగు మరియు పదిహేను పైసలు మాత్రమే)**
స్థిరాస్తి వివరం	ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి (మం), ఉద్దండపురం (గ్రామం మరియు పంచాయతీ, హనుమాన్ విగ్రహం దగ్గర, సర్వే నం.58/11 వద్ద గల ఆస్తి యావత్తు. విస్తీర్ణం: 272 ఎ.గజాలు. **సరిహద్దులు:** తూర్పు: రోడ్డు, పడమర: పి.శ్రీను మరియు దివానమ్ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రామాల మన్నియ్య ఇల్లు
రిజర్వు ధర ఐఎస్ఆర్‌లో	**రూ. 47,97,468/-**
ఇఎండి	**రూ. 479746.8/-**
ఇ-వేలం తేది మరియు సమయం:	**24/03/2026** మ.2.00 గం.ల నుండి సా.4.00 గం. వరకు
ఇ-వేలం పోర్టల్	**https://bankauctions.in**
ఇఎండి సమర్పణకు చివరి తేది	23/03/2026
బిడ్ పెంపు మొత్తం రూ.లలో	**రూ.25000/-**
హామీ గల రుణదాతకు తెలిసిన రుణభారములు	తెలియదు
ఆస్తి తనిఖీ తేది	ముందస్తు అనుమతితో **08/03/2026** నుండి **23/03/2026** వరకు ఏదేని పని దినమున ఉ.10.00 గం.ల నుండి సా. 5. గం. మధ్యన

ఏదేని కారణం చేత నిర్ణయించిన తేదీన వేలం నిర్వహించకబడకపోతే హామీ గల రుణదాత యొక్క విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం రూపంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలుపర్చబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకము గమనించవలెను. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు లింక్‌ను **https://bankauctions.in and https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices** దయచేసి చూడగలరు.

తేది : 06/03/2026 **అధీకృత అధికారి**
ప్రదేశం: పూణె **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

Omkara Assets Reconstruction Pvt. Ltd. OMKARA ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED

నమోదిత కార్యాలయం: 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607, ఫోన్ నెం: 04212221144, కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్‌కర్ మార్గ్, ఆర్.జి. గడ్డరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028, టెల్: 022-26544000/ 9167490977

(అనుబంధం-IV-A) (రూల్ 8(6) & 9(1) నిబంధన చూడుడు **ఇ-వేలం తేది : 26.03.2026**

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

నోటీసు ద్వారా ప్రత్యేకించి ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత (లు) / హామీదారు(లు) / తనఖాదారు (లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఒఎఆర్‌పిఎల్)** గా కంపెనీల చట్టం 1956 లోని నిబంధనల క్రింద ఇన్‌కార్పొరేట్ అయిన కంపెనీగా SARFAESI చట్టం, 2002 (2002 యొక్క 54) (SARFAESI చట్టం, 2002) లోని సెక్షన్ 3 క్రింద అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా నిఐఎన్ నెం. యు67100టిజి2014 పిటిసి 020363 తో రిజిస్ట్రర్డ్ కార్యాలయం 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607 మరియు కార్పొరేట్ కార్యాలయం కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్‌కర్ మార్గ్, ఆర్.జి. గడ్డరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028తో ఓంకార పిఎస్ -26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్ట్‌గా వ్యవహరిస్తూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వద్ద నమోదు అయినారు. అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 30.09.2021 ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 5 క్రింద పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిహెచ్‌పిఎల్) (పూర్వపు మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడే) నుండి ఈ క్రింది తెల్పిన సెక్యూరిటీలతో పాటు రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) యొక్క రావలసిన బకాయి మొత్తం, వడ్డీ & అన్ని హక్కులు, టైటిల్స్ పొందినారు. తదుపరిగా సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి ద్వారా సెక్యూర్డ్ ఆస్తి (లు)లను లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) ల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ చెందిన ఈ క్రింది తెల్పిన బకాయిలను వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన రికోర్స్ పద్ధతి కాకుండా ఈ క్రింది తెల్పిన తేదీన సదరు సెక్యూర్డ్ ఆస్తులను అమ్మబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము (ఇఎండి) మరియు ఇతర వివరములు ఈ క్రింది తెలియజేసినారు.

రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు	రావలసిన బకాయిలు రూ.లలో	డిమాండ్ నోటీస్ తేది:
1. కె.ఎఆర్ఎం లక్ష్మి ప్రసాద్ (రుణగ్రహీత) 2. వెంకట పద్మ